TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 107 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ మంగళవారం.11.11.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# ఓ అనామకుడి అసాధారణ ప్రయాణం




పైరగాలిలో, పక్షుల గుంపులో, వాన చినుకులో, కొండవాగులో, మట్టి వాసనలో పుట్టిన సహజమైన కవిత్వం అందెశ్రీ సొంతం. ఆయన పాటలు జన బాహుళ్యాన్ని చైతన్యపరుస్తాయి, హృదయాలనూ ద్రవింపజేస్తాయి.

గొర్రెల కాపరిగా పని చేసినా, తాపీ పని చేసినా.. ప్రకృతినే బడిగా మల్చుకున్న అసాధారణ ప్రజ్ఞాశాలి. చిన్ననాటి నుంచి ఆధ్యాత్మిక ప్రపంచంతో మమేకమైన అందెశ్రీ ఎన్నో భక్తి పాటలు, పద్యాలు పాడారు.

'రామం భజే.. రామం భజే.. శ్రీరాముడు ఏమన్నాడు.. రామం భజే..' అంటూ భక్తి పారవశ్యంలో మునిగిపోయిన అందెశ్రీని 'దుక్కి దున్ని దుక్కి దున్ని బొక్కలిరిగెరా.. మా యన్న ఓ జీతగాడా పక్కా లిరిగెరా..' సాగిన జనం పాట.. ఆయన్ని ప్రజాకవిగా అడుగులు వేసేలా చేసింది.

ఆ తరువాత విన్న 'పల్లెటూరి పిల్లగాడా.. పశులుగాసే మొనగాడా.. పాలు మరచి ఎన్నాళ్లు అయ్యిందో..పాల బుగ్గల జీతగాడా..' పాట ఏకంగా ఉద్యమాలను ఆకళింపు చేసుకునేలా చేసింది.

దళిత ఉద్యమాలు, విప్లవ ఉద్యమాలు, స్త్రీవాద ఉద్యమాలు, తెలంగాణ ఉద్యమం.. ఇలా అన్నింటిలోనూ పాల్గొన్న ఆయన ఎన్నో భిన్న పాటలతో ప్రజలను చైతన్య వంతులను చేశారు. ఆయన పాటలు ప్రజలను ఎంతగా ఊర్రూత లూగించాయో, అదే స్థాయిలో వారి హృదయాలను ద్రవింపజేశాయి. ప్రజా కవిగా ప్రజల గుండెల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సొంతం చేసుకున్న అందెశ్రీ సినీ పాట ప్రయాణం కూడా యాదృచ్ఛికంగా జరిగింది. వ్యక్తిగత కారణాల వల్ల 1994వ సంవత్సరంలో ఆత్మహత్య చేసు కోవాలనే నిర్ణయానికి వచ్చిన అందెశ్రీకి ధైర్యం చెప్పి, సినిమా పాట వైపు అడుగులు చేసేలా యలిమంచిలి శేఖర్ ప్రేరణ ఇచ్చారు.

2004లో ఆర్.నారాయణమూర్తి నిర్మించిన 'వేగుచుక్కలు' చిత్రం కోసం అందె శ్రీ రాసిన 'కొమ్మ చెక్కితే బొమ్మరా.. కొలిచి మొక్కితే అమ్మరా..ఆదికే ఇది పాదురా.. కాదంటే ఏది లేదురా.. జాతిగుండెలో జీవనదముల–జాలువారే జానపదముల.. గ్రామమును కాపాడ వెలిసిరి గ్రామదేవతలెందరో..' పాటను వాడుకున్నారు.

ఒక తల్లి తన పిల్లలను కాపాడుకున్నట్లే గ్రామదేవతలు కూడా గ్రామాన్ని అలాగే కాపాడుకుంటారని, అలాగే అమ్మను, అమ్మతనాన్ని ఎంతో అద్భుతంగా అందెశ్రీ ఈ పాటలో వివరించారు.

2006లో విడుదలైన 'గంగ' చిత్రం కోసం రాసిన 'వెళ్ళిపోతున్నావా తల్లి..' అంటూ సాగే పాట అందెశ్రీకి ఉత్తమ గీత రచయితగా ప్రతిష్టాత్మక నంది అవార్డుని తీసుకొచ్చింది.

'మాయమై పోతున్నాడమ్మా మనిషన్నవాడు.. మచ్చుకైనా లేడు చూడూ.. మనావత్వం ఉన్న వాడు నూటికో కోటికో ఒక్కడే ఒక్కడు.. ఏడ ఉన్నడో కానీ కంటికీ కానరాడు' అంటూ స్వార్థంతో మానవత్వాన్ని మరచిన మనుషుల వైనాన్ని ఎత్తి చూపుతూ రాసిన పాటను 2007లో ఆర్.నారాయణమూర్తి తెరకెక్కించిన 'ఎర్రసముద్రం' చిత్రంలో వాడారు.

ఈ పాటతో అందెశ్రీ పేరు సర్వత్రా మారు మోగిపోయింది. ఇక తెలంగాణ ఉద్యమ సమయంలో వచ్చిన 'జై బోలో తెలంగాణ' చిత్రం కోసం ఆయన రాసిన జనజాతరలో మన గీతం మరో ఆణిముత్యంగా నిలిచింది. 'జన జాతరలో మనగీతం–జే గంటలు మోగించాలి.. ఒకటే జననం ఓహో.. ఒకటే మరణం ఆహా.. జీవితమంతా ఓహో.. జనమే మననం ఆహా..' అంటూ ఉద్యమానికి ఊపునివ్వడంతోపాటు నిద్రాణమై ఉన్న తెలంగాణ రణ నినాదాన్ని రగిలించిన ఈ పాట అందెశ్రీ కలం నుంచి జాలు వారిందే. అందెశ్రీ సినీ పాట ప్రస్థానంలో ఆర్.నారాయణమూర్తి సినిమాలకే ఎక్కువ పాటలు రాశారు. అలాగే 'బతుకమ్మ' చిత్రానికి పాటలు రాయడంతోపాటు సంభాషణలు కూడా రాశారు. దాదాపు 30 సినిమాలకు పాటలు రాసిన ఆయన ప్రేక్షకుల మనసులపై తనదైన పాట సంతకం చేశారు. అందె శ్రీ రాసిన 'జయజయహే తెలంగాణ జననీ జయకేతనం..' తెలంగాణ రాష్ట్ర గీతంగా వినతికెక్కింది. అనామకుడి నుండి అందెశ్రీగా ఎదిగిన ఆయన అసాధారణ ప్రయాణం స్ఫూర్తిదాయకం.

ప్రజాకవి అందెశ్రీ మరణం కేవలం తెలంగాణ సమాజానికే కాదు యావత్ ప్రపంచ తెలుగు జాతికి తీరని లోటు ఆయన నా చిత్రాలు 'ఊరు మనదిరా, ఎర్ర సముద్రం, వేగు చుక్కల'కు అమోఘమైన పాటలు ఇచ్చి, చిత్ర విజయాలకు ఎంతో దోహదం చేశారు. 'ఎర్ర సముద్రం'లో మాయమైపోతున్నాడమ్మ మనిషి అన్న వాడు.. అనే పాట తెలంగాణ పాఠ్య పుస్తకాలలో ముద్రించబడింది. అదీ ఆ పాట గొప్పతనం. 'ఊరు మనదిరా'లోని 'చూడా చక్కని తల్లి చుక్కల్లో జాబిల్లి' అనే పాట తెలంగాణా ఉద్యమంలో అమోఘమైన రోల్ ప్లే చేయడమే కాదు నాటికి నేటికి ఏ నాటికి చిరస్థాయిగా ఉంటుంది. అలాగే 'కొమ్మ చెక్కితే బొమ్మరా.. కొలిచి మొక్కితే అమ్మరా' అనే పాట కూడా. అన్నింటినీ మించి 'జయ జయహే తెలంగాణా' పాటతో ఆయన జన్మ ధన్యం చేసుకున్నారు. ఎందుకంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ పాట గొప్పతనాన్ని గుర్తించి, గౌరవించి తెలంగాణ రాష్ట్ర గేయంగా ప్రకటించి అమలు చేస్తున్నది. ఎంతో అనుబంధం ఉన్న అందెశ్రీ ఇక లేరనే వార్తని జీర్ణించుకోలేక పోతున్నాను. –ఆర్.నారాయణ మూర్తి

లోకకవిగా పేరొందిన అందెశ్రీతో నాకు 30 ఏళ్ళ అనుబంధం ఉంది. నాకంటే చిన్నవాడే అయినప్పటికీ నా కళ్ళ ముందే గొప్పగా కవిగా రాణించి ఎంతగా ఆశ్చర్యపరిచాడో.. ఇప్పుడు మరణంతోనూ అంతకంటే ఎక్కువ ఆశ్చర్య పరిచాడు. నేను రాసిన స్మృతిగీతం అనే పుస్తకాన్ని అందెశ్రీ తన ప్రచురణ సంస్థ వాక్కులమ్మ ద్వారా ప్రచురించారు.

'నది' అనే కావ్యం కోసం ఆయన ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని నది మూలాలను సందర్శించారు. గొప్ప మానవతావాది. రాష్ట్ర గీతాన్ని రచించి, తెలంగాణ విశ్వకవిగా మన మనసుల్లో నిలిచిపోయిన ఆయనకు మా అమ్మనాన్నలు సుద్దాల హనుమంతు, జానకమ్మ జాతీయ అవార్డుని అందించాం. – సుద్దాల అశోక్‌తేజ

# నవీన్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి



హైదరాబాద్/ బాలానగర్ :అమృత్ తెలంగాణ: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం యూసఫ్‌గూడ పార్టీ కార్యాలయంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, శ్రీహరి ముదిరాజ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. "నవీన్ యాదవ్ సేవకుడు. పదవి లేకుండానే అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తున్నాడు. బలహీన వర్గాల వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చింది. రెండేండ్లలో రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.6 లక్షల కోట్లు ఖర్చు చేసింది. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. జూబ్లీహిల్స్ అన్ని రంగాల్లో మరింతంగా అభివృద్ధి చెందాలంటే నవీన్‌ను గెలిపించండి" అని భట్టి ఓటర్లను కోరారు.

పదేండ్లు మంత్రిగా పని చేసిన హరీశ్‌రావు మతి భ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ 30 వేల నుంచి 50 వేల ఓట్ల మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఫేక్ సర్వేలు చేసుకుని గెలుస్తామనే భ్రమలో బీఆర్ఎస్ ఉందని ఎద్దేవా చేశారు. పదేండ్ల ఆ పార్టీ పాలన చూసిన జనాలు అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించినా తీరు మార లేదని విమర్శించారు. కేసీఆర్, కిషన్ రెడ్డి కలిసి బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని బలి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పార్టీకి ఎవరు ఓటు వేసిన నోటాకు ఓటు వేసినట్టేనని అభిప్రాయపడ్డారు. అదే విధంగా అసత్య ప్రచారంతో ప్రజలను తప్పుదోవపట్టిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, ఆ పార్టీకి ఓటుతో గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. ఎర్రగడ్డ డివిజన్‌లోని కల్యాణ్ నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి వి. నవీన్ కుమార్ యాదవ్‌ను గెలిపించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీకి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ డా.జీవీ వెన్నెల గద్దర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు గల్లీ.. గల్లీ.. తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. డిప్యూటీ సీఎం మల్లు, మంత్రి జూపల్లి మాట్లాడారు..

ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. స్థానికుడైన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. 22 నెలలుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు.

# రాజస్థాన్, తెలంగాణ రోడ్డు ప్రమాదాలపై సుప్రీంకోర్టు సుమోటో



హైదరాబాద్: ఇటీవల రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాలనుసుప్రీంకోర్టు సోమవారం సుమోటోగా స్వీకరించింది.ఈ రెండు ప్రమాదాల్లో దాదాపు 40మందిప్రాణాలుకోల్పోయారు.వీరిలోఎక్కువమంది చిన్నారులే చనిపోవడం భయాందోళనలకు గురిచేస్తోందని సుప్రీం కోర్టు తెలిపింది.భారతీయరోడ్లుఅమాయకులని చంపేస్తున్నాయి. ఎందుకిలాజరిగిందో వివరణ ఇవ్వాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్ఎస్ఎఐ)ను సుప్రీంకోర్టు ఆదేశించింది. రెండు రోజుల్లో భయంకరమైన ప్రమాదాలు జరిగాయి.ఈ ప్రమాదాల్లో దాదాపు 40 మంది చనిపోయారు. ఈసంఖ్యచాలాఎక్కువఅనిజస్టిస్ జె.కె మహేశ్వరి, జస్టిస్‌విజరుబిష్ణోరులతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది.

# దేశ విద్యా రంగానికి పునాదులు వేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: స్వతంత్ర భారత దేశ విద్యాశాఖ మొదటి మంత్రిగా పని చేసి దేశ విద్యా రంగానికి పునాదులు వేసిన ఘనత మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కే దక్కుతుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కొనియాడారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి (జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవం ) సందర్భంగా విద్యారంగ ప్రగతికి ఆయన చేసిన సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మెన్‌గా, వయోజన అక్షరాస్యత, సార్వత్రిక ప్రాథమిక విద్య, 14 సంవత్సరాల్లోపు బాలబాలికలందరికీ నిర్బంధ ఉచిత విద్య, వత్తి శిక్షణతో పాటు యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ ఏర్పాటు వంటి విభిన్న విధానాలతో దేశంలో విద్యారంగ అభివద్ధికి ఆజాద్ ఎంతగానో కషి చేశారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు.

ఆయన జయంతి రోజు నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఆయన స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగానే గ్రామీణ, నిరుపేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన ఉచిత విద్యనందించేందుకు ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. ఐటీఐలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేశామని, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు ఉపాధ్యాయులు, లెకర్చర్ల నియామకంతో రాష్ట్రంలో విద్యాభివద్ధికి పాటుపడు తున్నామని సీఎం తెలిపారు.

జాతీ యోద్యమంలో పాల్గొనడంతో పాటు అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షుని గా ఆజాద్ ఎనలేని సేవలు అందిం చారని సీఎం కొనియాడారు. ఖిలాఫత్ ఉద్యమములో పాల్గొని బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరా డారనీ, జాతీయోద్యమములో హిందూ, ముస్లిం ఐక్యతను కోరుకొని దేశ విభజనను వ్యతిరేకించారని సీఎం గుర్తు చేసారు. స్వాతంత్ర్యం అనంతరం మైనారిటీలకు గొంతుకగా నిలిచారనీ, ఆజాద్ జయంతిని మైనార్టీ సంక్షేమ దినోత్సవంగా జరుపుకుంటు న్నామనీ, ప్రజా ప్రభుత్వంలో మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం నూతనంగా ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన' 'రేవంతన్నా కా సహారా' కింద ఫకీర్, పథకాలు ప్రారంభించి నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు.

# ఆర్థికాభివృద్ధిలో స్ఫూర్తిదాయకం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: అవకాశమిస్తే ఆ ఆదివాసీ మహిళలు ఎవరితోనూ తీసిపోరు. ఏదైనా సాధించగలరు. వారి వెనుకబాటుతనానికి అవకాశాలు రాకపోవడమే కారణం. భీమ్ భాయి ఆదివాసి మహిళా సహకార సంఘం సాధించిన విజయం ఈ విషయాన్ని నిరూపించింది. వారు ఇప్పపువ్వు లడ్డూల ఉత్పత్తితో ఏడాదికి రూ 1.27 కోట్ల టర్నోవర్ సాధించి ఆర్థికాభివృద్ధిలో స్ఫూర్తిదాయకంగా నిలిచారు. రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క వారు సాధించిన విజయానికి అభినందనలు తెలిపింది. ఆ మహిళా సంఘం సాధించిన విజయ ప్రస్థానమిది. మహిళల ఆర్థిక అభ్యున్నతికి ప్రభుత్వం చేయూతగా ఉంటున్నది. అందులో భాగంగా ఆదివాసీ గిరిజన మహిళల ఆర్థిక సాధికారతకు ఉట్నూర్ ఐటీడీఏ నైపున్యాభివృద్ధి విభాగం ద్వారా కృషి చేస్తున్నది.

## ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వేగంగా, పారదర్శకంగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులకు ఆదేశించారు.



కవి అందెశ్రీ మరణ వార్తపై మౌనం పాటిస్తున్న జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అధికారులు




ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ రాజార్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో నిర్ధారించి, పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, ఉపాధి,

భూభారతి సహా వివిధ విభాగాలకు చెందిన మొత్తం 108 దరఖాస్తులు అందాయని, వాటిని శాఖల వారీగా త్వరితగతిన పరిశీలించి పురోగతి వివరాలు దరఖాస్తుదారులకు తెలియజేయాలని సూచించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతం రచయిత, కవి అందే శ్రీ మరణవార్తపై కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులు రెండు నిమిషాల మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీవో స్రవంతి, డిప్యూటీ కలెక్టర్ వంశీ కృష్ణతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో పత్తి, సోయా, మొక్కజొన్న కొనుగోళ్ల కేంద్రాలు ప్రారంభమై కొనుగోళ్ళు సజావుగా సాగుతున్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.






వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజార్షి షా

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ సోమవారం హైదరాబాద్ నుండి వరి ధాన్యం, పత్తి, సోయా కొనుగోళ్లపై రాష్ట్ర పౌర సరఫరాలు, వ్యవసాయ శాఖల మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలిసి జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ, మార్కెటింగ్, సంబంధిత శాఖల అధికారుల తో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 11 పత్తి కొనుగోలు కేంద్రాలు, 33 జిన్నింగ్ మిల్లులు ద్వారా కొనుగోళ్ళు ప్రారంభమయ్యాయి అని తెలిపారు. కొనుగోళ్లను 12 క్వింటాలకు పెంచాలని, కౌలు రైతులకు ఏఈఓ ల ద్వారా మేజ్, సోయాబీన్ అవకాశం కల్పించాలని కలెక్టర్ మంత్రులను కోరారు. వీటితోపాటు జిల్లాలో 12 సోయాబీన్, 6 మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోళ్ళు సజావుగా జరుగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా 4 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెండు రోజుల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, డిప్యూటీ కలెక్టర్ వంశీకృష్ణ, వ్యవసాయ మార్కెటింగ్, రవాణా, సిసిఐ, ఇతర సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



హాజరైన జిల్లా అధికారులు

అమృత తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె స్వయంగా హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీపై అధికారులు వెంటనే స్పందించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సమీక్షించి, సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగాలని స్పష్టం చేశారు. మండల ప్రత్యేక అధికారులు ఫీల్డ్ విజిట్లు నిరంతరం నిర్వహిస్తూ, పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల ఫేషియల్ రికగ్నిషన్ హాజరు వ్యవస్థ పై పర్యవేక్షణ కఠినంగా ఉండాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు ను నిరంతరం పర్యేక్షించాలని ఆదేశించారు. అనంతరం బాల్యవివాహాల నిర్మూలనకు సంబంధించి జిల్లాలో చేపట్టనున్న అవగాహన కార్యక్రమాల గోడప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. బాల్యవివాహాల నిర్మూలనపై ప్రజల్లో చైతన్యం పెంచేందుకు విస్తృత కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పి సీఈవో గోవింద్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.





గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె స్వయంగా హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీపై అధికారులు వెంటనే స్పందించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సమీక్షించి, సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగాలని స్పష్టం చేశారు. మండల ప్రత్యేక అధికారులు ఫీల్డ్ విజిట్లు నిరంతరం నిర్వహిస్తూ, పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల ఫేషియల్ రికగ్నిషన్ హాజరు వ్యవస్థ పై పర్యవేక్షణ కఠినంగా ఉండాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు ను నిరంతరం పర్యేక్షించాలని ఆదేశించారు. అనంతరం బాల్యవివాహాల నిర్మూలనకు సంబంధించి జిల్లాలో చేపట్టనున్న అవగాహన కార్యక్రమాల గోడప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. బాల్యవివాహాల నిర్మూలనపై ప్రజల్లో చైతన్యం పెంచేందుకు విస్తృత కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పి సీఈవో గోవింద్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ని పంటల కొనుగోలు ప్రక్రియ వేగంగా చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.



వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సోమవారం సాయంత్రం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో భాగంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, వరి, పత్తి, సోయా, మొక్కజొన్న పంటల కొనుగోలు ప్రక్రియ నిర్ణిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరిపడినన్ని గన్ని సంచులు, తూకపు, తేమ యంత్రాలు, టార్పలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఇప్పటివరకు ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు, అంచనా కోనుగోలు, ఇప్పటివరకు కొనుగోలు చేసిన పంట, ఇంకనూ ప్రారంభించాల్సిన కొనుగోలు కేంద్రాలు, కొనుగోలు చేయాల్సిన పంట, తదితర అంశాల వివరాలను పలువురు అధికారులను అడిగి తెలుసుకున్నారు. పంట కొనుగోలుకు ఈనెల కీలకమని, అధికారులు జాగ్రత్తగా ఉండాలన్నారు. వాతావరణ పరిస్థితులు మారే అవకాశం ఉన్నందున రైతులకు నష్టం వాటిల్లకుండా నిర్ణిత గడువులోగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. వాతావరణ వివరాలను రైతులకు తెలియజేస్తూ, పంట ధాన్యం నష్టపోకుండా చూడాలని చెప్పారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, సకాలంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కలెక్టర్లు స్వయంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తూ, కొనుగోలు ప్రక్రియ సరిగ్గా జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. పంటల తేమ శాతం విషయంలో రైతులకు ఉపశమనం కలిగేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతామని అన్నారు. కౌలు రైతులకు తమ పంటను అమ్ముకునే విషయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. వెంట వెంటనే రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేయాలని తెలిపారు. పంటల కొనుగోలులో రాబోయే 3,4 వారలు అత్యంత కీలకమని మంత్రి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం వీసీ హాలు నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడా కూడా అన్ని పంటల కొనుగోలు ప్రక్రియ ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహిస్తున్నామని అన్నారు. ఇంకా ఏవైనా పంటల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనట్లయితే వెంటనే ప్రారంభించాలన్నారు. పంటల తేమ శాతం విషయంలో రైతులకు వెసులుబాటు కలిగించాలని అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా అన్ని సౌకర్యాలు కల్పించాలని వివరించారు. టార్పలిన్ లు, గన్ని సంచులు సరిపడిన్నని అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. పంటలన్నింటినీ రైతులు ప్రభుత్వానికే అమ్మేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వివరించారు. రోజువారీగా కొనుగోలు చేసిన పంటల వివరాలు తమకు అందజేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన వరి ధాన్యపు వివరాలు ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ రోజువారీగా పూర్తి చేసి, రైతులకు సకాలంలో డబ్బులు జమ అయ్యే విధంగా చూడాలని అన్నారు. పొరుగు రాష్ట్రాల నుంచి ధాన్యం జిల్లాలోనికి అమ్మేందుకు తీసుకురాకుండా ఉండేలా అన్ని అంతర్రాష్ట్ర చెక్ పోస్టుల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు కలిగితే పౌర సరఫరాల టోల్ ఫ్రీ నెంబర్ 91829 58858 ను సంప్రదించాలని సూచించారు. పంటల కొనుగోలుకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులంతా సమన్వయంతో పనిచేసి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్ణీత సమయంలో పంటల కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీవో రత్నకళ్యాణి, పౌర సరఫరాల అధికారి రాజేందర్, పౌర సరఫరాల జిల్లా మేనేజరు సుధాకర్, డీఆర్డీవో విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, డి సి ఓ నర్సయ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ, జిల్లా పరిషత్, మున్సిపల్ శాఖలకు వివిధ నిధులు, పన్నులు, తదితర రూపేనా సమకూరే నిధులు, ఆదాయాన్ని పకడ్బందీగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



సమావేశం హాజరైన మున్సిపల్ అధికారులు మరియు పంచాయతీ రాజ్ అధికారులు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సోమవారం రాత్రి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ, మున్సిపల్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖలకు వివిధ రూపాల్లో ప్రభుత్వాలు అందించే నిధులు, స్థానికంగా.. అద్దెలు, వివిధ పన్నులు, నిర్మాణ అనుమతుల ఫీజులు, లైసెన్సు ఫీజులు, నిర్మాణ అనుమతుల ఫీజులు, సంతలు, లే అవుట్లు, రిజిస్ట్రేషన్ లు, తదితర రూపాల్లో సమకూరిన నిధులు, వాటిలోంచి వినియోగించిన నిధుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ప్రతి ఒక్క రూపాయిని, సమగ్రంగా ప్రజల సౌకర్యార్థం వినియోగించాలని అన్నారు. వివిధ రూపాల్లో శాఖలకు వచ్చే ఆదాయం పెంపుపై దృష్ట సారించాలని పేర్కొన్నారు. ప్రజలంతా నూతన నిర్మాణాలకు సంబంధించి అనుమతులు తప్పనిసరిగా పొందాలని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, నిర్మల్, ఖానాపూర్ ల మున్సిపల్ కమిషనర్ లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో శాస్త్ర స్కూల్ విద్యార్థుల ప్రతిభ





మిర్యాలగూడ :అమృత్ తెలంగాణ: ఇటీవల దేవరకొండలో జరిగిన ఆయుష్ కరాటే అకాడమీ నిర్వహించిన కరాటే పోటీలో మిర్యాలగూడలోని శాస్త్ర స్కూల్ విద్యార్థులు పోటీలో ప్రతిభ కనబర్చారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో పథకాలు సాధించారు. అపర్ణ బ్లూ బెల్ట్ కేటగిరీలో కటాస్ విభాగంలో ప్రథమ స్థానం గోల్డ్ మెడల్, ఆనంద రూప ఆరంజ్ బెల్ట్ కేటగిరిలో కట స్ భాగంలో ప్రథమ స్థానం గోల్డ్ మెడల్, స్నేహ ఎల్లో బెల్ట్ కేటగిరి కటాస్ విభాగంలో ప్రథమ స్థానం గోల్డ్ మెడల్, అభిరామ్ ఎల్లో బెల్ట్ కేటగిరి లో కటాస్ భాగంలో ప్రథమ స్థానం గోల్డ్ మెడల్, లత్యశ్రీ వైట్ బెల్ట్ కేటగిరీలో కటాస్ విభాగంలో ద్వితీయ స్థానం సిల్వర్ మెడల్, శ్రీ సంయుక్త ఎల్లో బెల్ట్ కేటగిరిలో కట స్ భాగంలో తృతీయ స్థానం బ్రాంచ్ మెడల్, రిషి వైట్ బెల్ట్ కేటగిరీలో కటాస్ భాగంలో తృతీయ స్థానం బ్రౌన్ మెడల్ సాధించినట్లు స్కూల్ చైర్మన్ చంద్రశేఖర్, కరస్పాండెంట్ పి శ్రీధర్ రెడ్డి, ప్రిన్సిపాల్ పి సింధు రెడ్డి లు తెలిపారు. వీటితో పాటు విద్యార్థులను కరాటే మాస్టర్ రామకృష్ణ నాయక్, పి ఈ టి జగన్, అమృత, గౌతమిలు అభినందించారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**గ్రీవెన్స్ డే ద్వారా ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం**

**జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....

ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన రాళ్ల బండి రవీందర్



రాళ్ల బండి రవీందర్ ను సన్మానిస్తున్న కాలనీవాసులు




*Congratulations Anna*

నిర్మల్ జిల్లా ఎస్పీకి మర్యాదపూర్వకంగా కలిసిన హెడ్ కానిస్టేబుల్ రాళ్ల బండి రవీందర్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నిర్మల్ జిల్లా జిల్లా ఎస్పీని జానకి షర్మిల ను మర్యాదగా పూర్వకంగా కలిసిన నూతన హెడ్ కానిస్టేబుల్ రాళ్ల బండి రవీందర్ ఎస్పీ రవీందర్ కు భుజం మీద పట్టి ధరించారు మరింత బాధ్యతగా ఉండాలని ఎస్పీ అన్నారు అదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ గ్రామీణ మండలంలోని జందాపూర్ గ్రామానికి చెందిన రాళ్ల బండి రవీందర్ తండ్రి రాళ్ల బండి పోశెట్టి 2007లో కానిస్టేబుల్ గా ఉద్యోగం పొందాడు చిన్నప్పటినుండి క్రికెట్ అంటే చాలా మక్కువ ఉండేది రాళ్ల బండి రవీందర్ ఆయన తెలిపారు క్రికెట్ ఆడటం వల్ల శరీరం చాలా ఫిట్‌గా ఉండడం జరుగుతుందని రాళ్ల బండి రవీందర్ తెలిపారు జందాపూర్ గ్రామంలో కాకుండా అదిలాబాద్ చుట్టుపక్కల క్రికెట్ ఆడేవారిని తెలిపారు నాకు ఈ జాబు రావడానికి కూడా క్రికెట్ ఎంత ఉపయోగం జరిగిందని ఆయన పేర్కొన్నారు

**నూతన హెడ్ కానిస్టేబుల్ రాళ్ల బండి రవీందర్ మాట్లాడుతూ**

జందాపూర్ గ్రామంలోని యువతకు ప్రోత్సహించే విధంగా ఆటపాడులో నా వంతు కృషి అందిస్తానని ఆయన తెలిపారు అదిలాబాద్ పట్టణంలోని కూడా ఆటల్లో ప్రోత్సహం ఉంటుందని తెలియజేశారు.

**హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన రాళ్ల బండి రవీందర్ ను అభినందించిన జందాపూర్ గ్రామం తాజా మాజీ సర్పంచ్ పసుల గంగాధర్**

జందాపూర్ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఉన్నత స్థాయికి వెళ్లాలని మాజీ సర్పంచ్ పసుల గంగాధర్ తెలియజేశారు గ్రామంలో ఉన్నటువంటి యువత చెడు మార్గాన్ని పక్కనపెట్టి మంచి మార్గంలో ఉండాలని యువతను ప్రోత్సహిస్తానని రాళ్లబండిరవీందర్ ను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అమృత్ తెలంగాణ తెలుగు దినపత్రికకు తెలియజేశారు

# జర్నలిస్టుల హక్కుల సాధనకు సమిష్టిగా పోరాడుదాం

## టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జెంకి సంపూర్ణ చారి





జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 10: జర్నలిస్టుల హక్కుల సాధనకు సమిష్టిగా పోరాడుదామని టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జెంకి సంపూర్ణ చారి పిలుపునిచ్చారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద గల టియుడబ్ల్యూజే ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్ లో జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొని జిల్లాలో జర్నలిస్టుల సమస్యలు ప్రస్తావించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. ప్రెస్ అకాడమి ఛైర్మెన్ నూతన అక్రిడేషన్ కార్డుల విధివిధానాలు రూపొందించి ఫైల్ మంత్రి వద్ద పెండింగ్ లో ఉందన్నారు. ఈ నెలాఖరులోగా అక్రిడేషన్ కార్డులను ఇవ్వకపోతే రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు జిల్లాలో ఉద్యమాలు చెపడదామని, ఇందుకు గాను కార్యవర్గ సభ్యులు భారీ సంఖ్యలో జర్నలిస్టులు తరలివచ్చి నిరసన కార్యక్రమాల్లో పాల్గొనేలా చూడాలన్నారు. అలాగే నూతన సభ్యత్వాలపై దృషి సారించాలని సూచించారు. కమిటీ ఆమోదం మేరకు వచ్చే నెలలో జర్నలిస్టుల కుటుంబాలకు వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని వివరించారు. అనంతరం ఇటీవల నూతనంగా ఎన్నికైన జాతీయ కౌన్సిల్ సభ్యులు రంగారావు, జిల్లా ఉపాధ్యక్షుడు లోక రమణా రెడ్డిలకు పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగుల గోపాల చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, అల్లే రాము, కోశాధికారి సిరిసిల్ల వేణు గోపాల్, సహాయ కార్యదర్శులు గుర్రం చంద్ర శేఖర్, కోరేపు రాజ్ కుమార్, చింత నరేష్, కార్యవర్గ సభ్యులు బాశెట్టి హరీష్, మనోజ్, లక్ష్మణ్, లక్ష్మీ నరసయ్య, శ్రీకాంత్, జమీర్ అలీ, శమ్ము తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చేయాలి.

**ప్రతి ఒక సమస్య పట్ల బాధ్యతయుతంగా వ్యవహరించాలి.**

**సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల రోజు నిర్వహణ**

**32 ఫిర్యాదులు స్వీకరణ, వెంటనే పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా సూచనలు.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల రోజును జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి ప్రజలు జిల్లా ఎస్పీ గారిని నేరుగా కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. సమస్యలను విన్న జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి బాధితుల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రతి ఒక్క సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఆదేశాలు ఇచ్చారు. ఈరోజు పోలీసు ముఖ్య కార్యాలయంలో దాదాపు 32 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవించుకున్నారు. సమస్యలను విన్నవించుకున్న వారిలో భూ సమస్యలు, ఫోర్జరీ సమస్యలు, అన్నదమ్ముల కుటుంబ తగాదాలు, వివిధ కేసుల కు సంబంధించిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ గారికి ప్రజలు నేరుగా తెలియజేశారు. సుదూర ప్రాంతాల ప్రజలు జిల్లా ఎస్పీ గారికి సమాచారం అందించాలన్న సమస్యలను విన్నవించాలన్న మెసేజ్ యువర్ ఎస్పీ అనే కార్యక్రమం ద్వారా ప్రారంభించబడిన 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచారం కానీ ఫిర్యాదులను కానీ తెలియజేయవచని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.

# అందెశ్రీ మరణం తెలంగాణ జాతికి తీరని లోటు

**అందెశ్రీ కి పద్మశ్రీ అవార్డు ప్రకటించాలి.**

**మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి**






జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 10: జగిత్యాల ఇందిరా భవన్లో అందెశ్రీ మృతికి ఘన నివాళులు అర్పించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రజాకవి, జానపద వాగ్గేయకారుడు అందెశ్రీ మృతి పై సంతాపం వ్యక్తం చేస్తూ, జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో కాంగ్రెసు పార్టీ ఆద్వర్యంలో మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి అందెశ్రీ చిత్ర పటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం,జగిత్యాల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కోవ్వత్తుల నివాళులు అర్పించారు అందెశ్రీ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు,రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులు అర్పించారు. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ,అందెశ్రీ రాసిన తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ..జననీ జయ కేతనంతోపాటు ఆయన రాసిన పాటలు ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తి రగిలించాయి. తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు సాహితీ వేత్తగా,సమాజానికి మాయ మై పోతున్నాడు మనిషన్నవాడు అని పాటలో అంతరించి పోతున్న మానవ విలువలకు అద్దం పట్టేలా రాసి సమాజాన్ని నెలకొల్పారు. అందెశ్రీ రాసిన జయ జయహే గీతాన్ని సి ఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర గీతంగా ప్రకటించారు. అందెశ్రీ కి 2014 లో రాష్ట్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డ్ కోసం ప్రతిపాదించినప్పటికీ అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. అందెశ్రీ సేవలకు గుర్తుగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, పద్మశ్రీ అవార్డ్ ప్రకటింప చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని జీవన్ రెడ్డి కోరారు.

# తెలంగాణ ఉద్యమంలో అందే వేసిన అందెశ్రీ ఇకలేరు

**అందెశ్రీ మృతి తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు**

**జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం**

**తెలంగాణ ప్రజల మదిలో పదిలం**





అందెశ్రీ గురించి మాట్లాడుతున్న న్యాయవాది అలల శంకర్రావు

జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రంలో న్యాయవాది అలాల శంకర్ రావు మాట్లాడుతూ, ప్రముఖ రచయిత అందెశ్రీ మృతి తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో అందెశ్రీ తన పాటల రచనలతో ఉద్యమానికి ఊపిరిని అందించారని, అనేక పాటలతో కళాకారులను, కవులను, మేధావులను, ప్రజలను సంఘటితం చేసి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటులో తనదైన భూమికను పోషించారని తెలిపారు. ఆయన రచించిన 'జయజయహే తెలంగాణ జననీ జయకేతనం' పాట చిరస్థాయిగా నిలుస్తుందని, ఆయన మృతిపై ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

# బాలికల ఆత్మరక్షణకు కరాటే శిక్షణ ప్రారంభం



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ నవంబర్ 10 కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి.ఎమ్ శ్రీ పథకం కింద ఇబ్రహీంపట్నం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు కరాటే ఆత్మరక్షణ విద్య శిక్షణ ప్రారంభమైంది. ప్రధానోపాధ్యాయులు రాజన్న గారి ఆధ్వర్యంలో, జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయ బృందం సమక్షంలో ఈ శిక్షణను ప్రారంభించారు. విద్యార్థినులు కరాటే నేర్చుకొని శారీరకంగా, మానసికంగా, ఆత్మరక్షణ పరంగా ఎదగాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, కరాటే మాస్టర్ విశ్వతేజ, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లాలో తొలి శాశ్వత డాగ్ కెన్నెల్ కు శ్రీకారం

**నేరాల అన్వేషణలో, భద్రతా వ్యవస్థలో జాగిలాల సేవలు అమూల్యం**

**జాగిలాల కోసం ప్రత్యేక డాగ్ కెన్నెల్ నిర్మాణం**

**జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల చొరవతో డాగ్ కెన్నెల్ ఏర్పాటుకు భూమిపూజ**





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నిర్మల్ జిల్లా ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు శాశ్వత డాగ్ కెన్నెల్ (Dog Kennel) లేకపోవడంతో, పోలీస్ విభాగంలో శ్వానదళం(జాగిలాల దళం) ఏర్పాటుకు అవసరమైన సదుపాయాలు లేవు. అయితే జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ప్రత్యేక శ్రద్ధతో ఉన్నతాదికారుతో మాట్లాడి నిర్మల్ జిల్లాకు శాశ్వత డాగ్ కెనల్ ఏర్పాటు చేయించే దిశగా చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో, నిర్మల్ జిల్లా కొత్తగా నిర్మిస్తున్న పోలీసు ప్రధాన కార్యాలయం సమీపంలో డాగ్ కెన్నెల్ నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం జరిగింది. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల స్వయంగా భూమి పూజలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...

జిల్లా ఏర్పడిన నాటి నుండి నిర్మల్‌లో శాశ్వత డాగ్ కెన్నెల్ లేదు. నేరాల అన్వేషణలో, పేలుడు పదార్థాల గుర్తింపులో, మరియు పోలీసు శిక్షణా కార్యక్రమాలలో జాగిలాలు కీలక పాత్ర పోషిస్తాయి. శాశ్వత డాగ్ కెన్నెల్ ఏర్పాటుతో నిర్మల్ పోలీస్ శాఖకు సాంకేతికంగా, ఆపరేషనల్‌గా బలాన్ని చేకూర్చుతుంది," అని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ తెలిపారు. "ఇది నిర్మల్ పోలీస్ శాఖ అభివృద్ధిలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది," అని పేర్కొన్నారు. వీలయినంత తొందరగా కెన్నెల్ పూర్తి చేయాలని కాంట్రాక్టర్ మరియు ఏ.ఈ అనిల్ కి సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న ప్రధాన కార్యాలం మరియు నివాస గృహాల పనుల మీద సమీక్ష నిర్వహించారు. ఈ నెల లో నివాస గృహాలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు ఇన్స్పెక్టర్ లు గోవర్ధన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, కృష్ణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామ్ నిరంజన్ రావు, శేఖర్, రమేష్, రామ కృష్ణ , ఎస్ఐ లు ఆర్.ఎస్ఐ లు ఏఈ అనిల్, కాంట్రాక్టర్, జిల్లా డాగ్‌స్క్వాడ్ సిబ్బందిమరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వెల్ఫేర్ బోర్డు స్కీమ్లను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతిని ఉపసంహరించాలి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ బోర్డు ద్వారానే కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలి సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలి పెన్షన్, సహజ మరణానికి రూ.5 లక్షలు, ఇతర పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి సి ఐ టి యూ డిమాండ్: బొజ్జ ఆశన్న సి ఐ టి యూ జిల్లా అధ్యక్షులు తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం సిఐటియు రాష్ట్ర కార్యాలయం హైదరాబాద్, తేదీ:నవంబర్ 10, 2025 నా జరిగింది. తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి నిధులను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వకూడదని, ఇప్పటికే ఇచ్చిన ?346 కోట్ల నిధులను వెంటనే మండలి ఖాతాలో జమ చేయాలని, ఆ కంపెనీలకు ఇచ్చిన ఇన్సూరెన్స్ అనుమతులను రద్దు చేయాలని తెలంగాణ బిల్డింగ్ /అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ సి ఐ టి యూ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశంలో మాట్లాడిన సిఐటియూ జిల్లాఅధ్యక్షులు బొజ్జ ఆశన్న మాట్లాడుతు.... కార్మికుల సంక్షేమ నిధులు ప్రజల సొమ్ము. వాటిని ప్రైవేట్ కంపెనీలకు అప్పగించడం అన్యాయం. ప్రభుత్వం ఈ నిర్ణయాన్నివెంటనే వెనక్కి తీసుకొని, నిధులను భద్రపరిచి, కార్మికుల ప్రయోజనాలను కాపాడాలి. సమావేశంలో నాయకులు భవన నిర్మాణకార్మికులసంక్షేమానికి సంబంధించిన పథకాలను సమర్థంగా అమలు చేయాలని, ప్రభుత్వం కార్మికుల హక్కులను పరిరక్షించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న

# మాజీ మంత్రి జోగు రామన్న ప్రెస్ మీట్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మార్కెట్ యార్డులో కొనుగోలులలో వేలిముద్ర నిబంధనలు తొలగించాలని మాజీ మంత్రి జోగురామని డిమాండ్ చేశారు రైతులకు, రైతు కుటుంబాలకు సౌకర్యంగా ఉన్నటువంటి ఓటీపీ విధానాన్ని వర్తింపజేయడం ద్వారా రైతాంగానికి మేలు జరుగుతుందని జోగు రామన్న అన్నారు.. రైతు సంక్షేమాన్ని విస్మరిస్తే ఎంపీ ఎమ్మెల్యేను రోడ్లమీద తిరగనివ్వం. కేంద్రం పరిధిలోని పసల్ బీమాపై బిజెపి నాయకుల కపట నిరసన. రైతులు ఎంతగానో మనోవేదన పడుతున్న పత్తిపై తేమ నిబంధన తొలగించాలని డిమాండ్ చేస్తే ఉంటే స్థానిక ఎంపీ ఎమ్మెల్యేలు జూబ్లీహిల్స్ ఎన్నికలపై దృష్టి సారిస్తున్నారు ఇది వారి దుస్థితి.. ప్రీమియం తామే కడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీపై ఆదిలాబాద్ ఎంపీ ఎమ్మెల్యే ఎందుకు సీఎం పై ఒత్తిడి పెంచడం లేదు.. రైతుల పక్షన బి ఆర్ఎస్ పార్టీ ఆందోళన నిరసన కార్యక్రమాలకు మరోసారి సిద్ధం ఉ ఒదని హెచ్చరించారు...

# సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని వెంటనే విరమించుకోవాలి: ఏఐటియుసి



భువనగిరి : అమృత్ తెలంగాణ: మధ్యాహ్న భోజన పథకాన్ని సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని కొడంగల్ నియోజకవర్గంలో అక్షయపాత్రకు ఇచ్చే విధానాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్ చేశారు. సోమవారం రోజున సెంట్రలైజ్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలని మధ్యాహ్న భోజన వంట కార్మికులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వంట కార్మికులుగా గత 23 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని, వీరికి సరైన జీతాలు గాని ఇతర సౌకర్యాలు ఏమి కల్పించకుండా ప్రభుత్వము శ్రమ దోపిడీ చేస్తున్నాదని, నేటి ప్రభుత్వము సెంట్రలైజ్డ్అందజేశారు కిచెన్ పేరుతో అక్షయపాత్ర వారికి కోడంగల్ లో ఈ నెల 14న ప్రారంభించుటకు సన్నాహాలు చేస్తున్నారు. అలాంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని నేడు రాష్ట్రవ్యాప్తంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ కలెక్టర్ల గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, రాష్ట్రంలో 54, 200 మంది వంట కార్మికులుగా పనిచేస్తున్నారని, వీరి ఉపాధి పోయే ప్రమాదము ఉన్నది కావున ప్రభుత్వము సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎప్పటికప్పుడు పిల్లలకు వేడివేడి భోజనం అందించాలని చెప్పినా, ప్రభుత్వం పట్టించుకోకుండా కార్మికుల పొట్టలు కొట్టే విధంగా ప్రైవేట్ వాళ్లకు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తు%శీ%దని అన్నారు. అలాంటి ప్రయత్నము విరమింపజేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని ఈనెల 24 నవంబర్ న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమని, కార్మికులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే విధంగా తరలిరావాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. వెంటనే ప్రభుత్వము స్పందించి కార్మికుల యొక్క హక్కులను కాపాడాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని మేనిఫెస్టో పెట్టిన విధంగా పదివేల రూపాయలు ఇవ్వాలని ప్రతి నెల 5వ తేదీ లోపల బిల్లులు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బాగుల వసంత, జిల్లా ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, నాయకులు శ్యామ్, పారిజాత, స్వేత,పుష్ప, పూర్ణమా, రమ, వరలక్ష్మి, వరమ్మ, రూప, లక్ష్మి, కౌశల్య, సంతోష లు పాల్గొన్నారు.

# సాంప్రదాయ కళల పరిరక్షణకు కృషి చేయాలి



నకిరేకల్ :అమృత్ తెలంగాణ: సాంప్రదాయ కళల పరిరక్షణకు ప్రభుత్వాలు కృషి చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ కోరారు. సోమవారం శాలిగౌరారం మండల కేంద్రంలో పిఎన్ఎం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలో ప్రాచీన నాగరికతగా పేరుగాంచిన భారతీయ సంస్కృతిని నేటి విష సంస్కృతి కబళిస్తోందన్నారు. వృత్తి సాంప్రదాయాలు,


జానపద కళారూపాలు క్రమంగా అంతరించిపోతున్నాయన్నారు. ఈ కళలే ఆధారంగా బతుకుతున్న అనేక కుటుంబాలు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాంప్రదాయక కళలను ప్రోత్సహించి, ఆదరించాల్సిన ప్రభుత్వాలు తమ బాధ్యతను విస్మరించాయని తీవ్రంగా విమర్శించారు. కళాకారుల కష్టాలు తగ్గించేందుకు పెన్షన్లు, ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, గుర్తింపు కార్డులు, ఉచిత బస్సు సౌకర్యం వంటి సదుపాయాలు వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలనే ప్రాతిపదికగా చేసుకొని ప్రజానాట్యమండలి చైతన్య పూరిత పాత్ర పోషిస్తోందన్నారు. కళ కళ కోసం కాదు ం కళ ప్రజల కోసమే అన్న నినాదంతో ముందుకు సాగుతుందన్నారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా పిఎన్ఎం ప్రజలలో చైతన్య నింపేందుకు కృషి చేస్తుందన్నారు.

# డ్రాగన్ బ్యూటీ క్రేజ్ తగ్గట్టుగానే..!



ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. ఎన్ని సినిమాలు చేశామన్నది కాదు ఎప్పుడు పాపులర్ అయ్యామన్నది ముఖ్యం అన్నట్టుగా ఇండస్ట్రీకి వచ్చి ఎన్నాళ్లయ్యింది అన్నది కాదు. ఎప్పుడు క్రేజ్ తెచ్చుకున్నాం అన్నది హీరోయిన్స్ కి లెక్క ఉంటుంది. అలా చేస్తున్న సినిమాలతో సినిమా సినిమాకు తమ రేంజ్ పెంచుకునే వారిలో చాలామంది భామలు ఉండగా వారిలో కొత్తగా డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్ చేరింది. ప్రదీప్ రంగనాథన్ తో డ్రాగన్ సినిమాలో అమ్మడు నటించగా ఆ సినిమాతో సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది. ఐతే ఈ సినిమాలో ఆమె పర్ఫార్మెన్స్ కి అదిరిపోయే మార్కులు పడ్డాయి. డ్రాగన్ ముందు వరకు కయదు రేంజ్ వేరు. ఆ సినిమా రిలీజ్ అయ్యాక కయదు లెవెల్ మారిపోయింది. డ్రాగన్ హిట్ తో యూత్ లో కయదుకి సూపర్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఐతే డ్రాగన్ బ్యూటీ తన పాపులారిటీకి తగినట్టుగానే ప్లానింగ్ చేస్తుంది. ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. జాతిరత్నాలు సినిమా డైరెక్టర్, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరో కాబట్టి ఈ సినిమా తప్పనిసరిగా కయదుకి మంచి హిట్ ఇస్తుందని నమ్ముతున్నారు. ఇదిలాఉంటే అమ్మడు సోషల్ మీడియా లో కూడా సందడి చేస్తుంది. ఆడియన్స్ లో తనకు వచ్చిన ఈ ఐడెంటిటీని మరింత పెంచుకునేలా చేస్తుంది కయదు లోహార్. అమ్మడు ఇలా ఫోటో షేర్ చేస్తే చాలు అలా వైరల్ అయిపోతున్నాయి. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ అయితే కయదు అంటే చాలా క్రేజీగా ఉన్నారు. ఆల్రెడీ కయదు టాలెంట్ చూసే శ్రీవిష్ణు అల్లూరి సినిమాకు ఆమెకు తీసుకున్నాడు. కానీ ఆ సినిమా వర్క్ అవుట్ కాకపోవడంతో ఆమెను ఎవరు పట్టించుకోలేదు. డ్రాగన్ సినిమా సక్సెస్ తర్వాత శ్రీవిష్ణు అల్లూరి సినిమా వీడియోస్ ట్రెండ్ అయ్యాయంటే కయదుకి తెలుగులో ఉన్న ఫాలోయింగ్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. ఐతే పాపులారిటీ అందరికీ వస్తుంది కానీ దాన్ని సక్సెస్ ఫుల్ కెరీర్ గా మలచుకోవడంలోనే కథానాయికల క్లవర్ నెస్ ఆధారపడి ఉంటుంది. అందుకే కయదు కూడా మంచి ప్లానింగ్ తోనే సినిమాలు చేస్తున్నట్టు తెలుస్తుంది. మరి తెలుగులో అమ్మడికి వచ్చిన ఈ క్రేజ్ తో స్టార్ హీరోయిన్ రేంజ్ కి వెళ్లేలా తన సినిమాల సెలక్షన్ ఉంటుందా లేదా అన్నది చూడాలి.

# రంభ ఊర్వశి మేనక చేతులెత్తేస్తారు!



నోరా సోషల్ మీడియాల్లో బోల్డ్ ఫోటోషూట్లతోను పాపులరైంది. ఈ బ్యూటీ తాజా ఫోటోషూట్ నెవ్వర్ బిఫోర్ అంటూ కితాబిచ్చేస్తోంది యూత్. స్వర్గంలోరంభ- ఊర్వశి- మేనక లను కొట్టే అందగత్తెలున్నారా? ఇంద్రుని కుమార్తెల అందచందాల సమ్మోహనానికి గురి కాని మగాడున్నాడా? .. కానీ ఇప్పుడు ఆ అభిప్రాయం మార్చుకుంటారు. ఇదిగో ఇక్కడ ఆ ముగ్గురిని తలదన్నే అప్సరస ప్రత్యక్షమైంది. ఒకే ఒక్క లుక్కు చాలు.. అల్ట్రా బ్యూటీ ముందు పోటీపడలేక రంభ ఊర్వశి మేనక చేతులెత్తేస్తారు. పోటీ నుంచి నిరభ్యంతరంగా తప్పుకుంటారు. భారతీయ సినీపరిశ్రమలో దశాబ్ద కాలంగా హవా సాగిస్తున్న మొరాకో బ్యూటీ నోరా ఫతేహి దేవతా సుందరి రూపంతో కుర్రకారు గుండెల్లో నిదురిస్తోంది. మతి చెడే అందంతో కవ్వించడంలోనే కాదు.. అద్భుతమైన డ్యాన్సింగ్ ప్రతిభతో హృదయాలను గెలుచుకుంది. నోరా సోషల్ మీడియాల్లో బోల్డ్ ఫోటోషూట్లతోను పాపులరైంది. ఈ బ్యూటీ తాజా ఫోటోషూట్ నెవ్వర్ బిఫోర్ అంటూ కితాబిచ్చేస్తోంది యూత్. ప్రఖ్యాత బ్రైడ్స్ టుడే కవర్ పేజీ కోసం నోరా ఫోజులు గుబులు రేకెత్తిస్తున్నాయి. ఈ భామ వైట్ అండ్ బ్లాక్ డిజైనర్ డ్రెస్ లో ఎంతో అందంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఆ నుదుటిన పాపిడిబొట్టు.. నల్లని కాటుక కళ్లు.. మెడలో వెండి హారం.. చూడగానే భారతీయ ట్రెడిషన్ ని ఎలివేట్ చేస్తుంటే, జడలో పది మూరల మల్ల చెండు సువాసనలు కుర్రకారును మత్తులోకి దించుతోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే...లారెన్స్ మాస్టార్ కాంచన చిత్రంలో నోరా ఫతేహి ఓ కీలక పాత్రలో నటిస్తోంది. ఈ సినిమా తాజా అప్ డేట్ తెలియాల్సి ఉంది. మరోవైపు రియాలిటీ షోల జడ్జిగాను నోరా పాపులరైంది.

# కిల్లింగ్ లుక్స్‌తో మిల్కీ బ్యూటీ



ఈమె చేసిన ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ముందు ముందు మరిన్ని చేసే అవకాశాలు ఉన్నాయి. మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలు కావస్తుంది. 2005లో శ్రీ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించడంతో పాటు ఎన్నో ప్రత్యేక పాటల్లోనూ నటించిన విషయం తెల్సిందే. హీరోయిన్‌గా మిల్కీ బ్యూటీ ఈమధ్య కాస్త స్లో అయినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ఈమె ఇప్పటికీ వరుసగా సినిమాలు చేయడంతో పాటు వెబ్ సిరీస్‌ల్లో నటించడంతో పాటు మ్యూజిక్ వీడియోలను సైతం వదలడం లేదు. ఈమె చేసిన ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ముందు ముందు మరిన్ని చేసే అవకాశాలు ఉన్నాయి. సినిమాలు, వెబ్ సిరీస్‌లు ఇలా అన్ని చోట్ల తన ప్రతిభను చూపిస్తూ తమన్నా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూనే ఉంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్‌తో సినిమాల్లో నటించడం ద్వారా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూ వస్తుంది. స్కిన్ షో చేసిన పాత్రలతోనే కాకుండా నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లోనూ నటించడం ద్వారా తమన్నాకు మంచి గుర్తింపు దక్కింది. ప్రస్తుతం ఈమె ఓదెల 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. ఆ సినిమాలో లేడీ అఘోరి పాత్రలో నటించడం ద్వారా సర్‌ప్రైజ్ చేయబోతుంది. అఘోరి పాత్రలో నటించేందుకు తమన్నా ఎలా ఒప్పుకుందంటూ కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఇలాంటి ఫోటో షూట్స్‌తో తమన్నా సోషల్ మీడియాలో సందడి చేస్తూనే ఉంటుంది. ఈసారి మిల్కీ బ్యూటీ కవ్వించే చూపులతో చంపేస్తోంది. వయసు పెరిగినా కొద్ది తమన్నా మరింత అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# సారీలో సెగలు పుట్టిస్తోన్న షామా సికిందర్!



బాలీవుడ్ టెంప్టింగ్ సంచలనం షామా సింకిందర్ హాట్ షో గురించి చెప్పాల్సిన పనిలేదు. నిక్కరేసినా..బికిని వేసినా..అందమైన చీర కట్టినా తనదైన మార్క్ ఎలివేషన్ తప్పనిసరి. చేతిలో సినిమాలు లేకపోయినా నెట్టింట క్రేజీ బ్యూటీగా వెలిగిపోతుందంటే? తనలో ఆ గ్లామర్ సీక్రెట్ అన్నదే కారణం. అందాల భామల్లో షామా షో మరింత ప్రత్యేకం. తనలో ఆ క్వాలిటీనే మిగతా భాలల నుంచి వేరు చేస్తుంది. యువత సహా పండు ముసలి వరకూ షామా హాట్ షోకి ఫ్లాట్ అయిపోవాల్సిందే. తాజాగా అమ్మడు మరోసారి సంప్రదాయ చీరకట్టులోనే చుక్కలు చూపిస్తుంది. ఇదిగో ఇక్కడిలా గులాబీ వర్ణం పువ్వుల డిజైన్ చీర మ్యాచింగ్ రవిక ధరించి వావ్ అనిపిపస్తుంది. చీరందమంతా షామా అందాల్లోనే దాగి ఉందా? అని ఆశ్చర్యం తప్పదు. సిగ్గులొలకబోస్తూ రెండు కళ్లు మూసుకుని పెదాలపై నవ్వుతో కుర్రాళ్లని అలా తొంగి చూసేలా చేయడం లేదు! ఒక ఫోటోలో అమ్మడి చెవులీలు హైలైట్ అని చెప్పాలి. డిజైన్ దిద్దులు అమ్మడి అందాన్ని మరింత ఫోకస్ చేస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తైతే షామాలో సిసలైన అందాలు మరో ఎత్తుగా నిలుస్తున్నాయి. పైటలా సైడేసి అందాలు విందు చేసేసింది. షోల్డర్ లెస్ బ్లౌజ్ లో షామా ఎద అందాలు ఓ రేంజ్ లో మంటలు పుట్టిస్తున్నాయి.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com